స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల 31.76 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం.268/1, 88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి05, 2వ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.సి9 **పడమర:** బ్లాక్ నెం.సి6 **ఉత్తరం:** ఓపెన్ ఏరియా **యస్06 ఫ్లాట్ 2వ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై **దక్షిణ:** ఓపెన్ టు స్కై **పడమర:** కారిడార్ **ఉత్తరం:** సి5-యస్5 ఫ్లాట్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ.4,51,231.90పై, NPA Date : 10-03-2024 నోటీసు తేది: 26-09-2024

25) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి దేసు రమణ** భర్త: గోవిందు, డోర్ నెం.6-15-13ఇ, అగ్ని మండల కోటయ్య వీధి, వాగు సెంటర్, కొత్తపేట, విజయవాడ-01 **2) శ్రీమతి దేసు రమణ** భర్త: గోవిందు, బ్లాక్ నెం.సి5, ఫ్లాట్ నెం.యస్10, 2వ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల 31.76 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం.268/1, 88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి05, 2వ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) సేల్ డీడ్: 4659/2022 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.సి9 **పడమర:** బ్లాక్ నెం.సి6 **ఉత్తరం:** ఓపెన్ ఏరియా **యస్10 ఫ్లాట్ 2వ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** కారిడార్ **దక్షిణ:** సి5-యస్9 ఫ్లాట్ **పడమర:** ఓపెన్ టు స్కై **ఉత్తరం:** సి5-యస్11 ఫ్లాట్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ.4,54,443.80పై, NPA Date : 10-03-2024 నోటీసు తేది: 26-09-2024

26) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి దేసు నాగమణి** భర్త: శ్రీనివాసన్, డోర్ నెం.1-3/4-180, నాలుగు స్తంభాల సెంటర్, విద్యాధరపురం, విజయవాడ-12 **2) శ్రీమతి దేసు నాగమణి** భర్త: శ్రీనివాస, బ్లాక్ నెం.సి5, ఫ్లాట్ నెం.జి03, గ్రౌండ్ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం. 268/1, 88/2లో గల 31.76 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం.268/1, 88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి05, గ్రౌండ్ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) సేల్ డీడ్: 4617/2022 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.సి9 **పడమర:** బ్లాక్ నెం.సి6 **ఉత్తరం:** ఓపెన్ ఏరియా **జి03 ఫ్లాట్ గ్రౌండ్ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్పేస్ **దక్షిణ:** సి5-జి4 ఫ్లాట్ **పడమర:** కారిడార్ **ఉత్తరం:** స్టేర్ కేస్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 4,53,328/-, NPA Date : 10-03-2024 నోటీసు తేది: 26-09-2024

27) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి పొలిశెట్టి రాధ** భర్త:రాజేష్, డోర్ నెం.9-51-17, కుమ్మరి వారి వీధి, 1వ లైన్, కొత్తపేట, విజయవాడ-1 **2) శ్రీమతి పొలిశెట్టి రాధ** భర్త:రాజేష్, బ్లాక్ నెం.సి6, ఫ్లాట్ నెం.టి03,3వ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.88/2లో గల 23.88 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం.88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి06, 3వ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) సేల్ డీడ్: 3377/2022 ఈ దిగువ హద్దులలో **సి06 బ్లాక్ హద్దులు తూర్పు:**బ్లాక్ నెం.సి5, **దక్షిణ:** బ్లాక్ నెం.సి8, **పడమర:** ఓపెన్ ఏరియా **ఉత్తరం:** ఓపెన్ ఏరియా **టి03 ఫ్లాట్ 3వ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్పేస్ **దక్షిణ:** సి6-టి4 ఫ్లాట్ **పడమర:** కారిడార్ **ఉత్తరం:** స్టేర్ కేస్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 4,53,121/-, NPA Date : 10-03-2024 నోటీసు తేది: 26-09-2024

28) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి పైలా వెంకట దుర్గా** భర్త: తవిటి నాయుడు, డోర్ నెం.9-41-121, ఆంజనేయ వాగు, కొత్తపేట, విజయవాడ-01 **2)శ్రీమతి పైలా వెంకట దుర్గా** భర్త: తవిటి నాయుడు, బ్లాక్ నెం.సి5, ఫ్లాట్ నెం.జి12,గ్రౌండ్ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/1, 88/2లో గల 31.76 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం.268/1, 88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి05, గ్రౌండ్ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) సేల్ డీడ్: 4637/2022 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.సి9, **పడమర:** బ్లాక్ నెం.సి6 **ఉత్తరం:** ఓపెన్ ఏరియా **జి12 ఫ్లాట్ గ్రౌండ్ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** కారిడార్ **దక్షిణ:** సి5-జి11 ఫ్లాట్ **పడమర:** ఓపెన్ టు స్పేస్ **ఉత్తరం:** ఓపెన్ టు స్పేస్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 4,55,543.80పై, NPA Date : 10-03-2024 నోటీసు తేది: 26-09-2024

29) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి పోలుకొండ ఫణీంద్ర కుమార్** భర్త: సత్యనారాయణ, హౌస్ నెం.3-46, యస్.ఎఫ్-05, వాంబే కాలని, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-15 **2) శ్రీమతి పోలుకొండ ఫణీంద్ర కుమార్** భర్త: సత్యనారాయణ, బ్లాక్ నెం.సి6, ఫ్లాట్ నెం.జి11, గ్రౌండ్ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-1 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.88/2 లో గల 23.88 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం. 88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి06, గ్రౌండ్ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) సేల్ డీడ్: 4637/2022 ఈ దిగువ హద్దులలో **సి05 బ్లాక్ హద్దులు తూర్పు:** బ్లాక్ నెం.సి5 **దక్షిణ:** బ్లాక్ నెం.సి5, **పడమర:** ఓపెన్ ఏరియా **ఉత్తరం:** ఓపెన్ ఏరియా **జి11 ఫ్లాట్ గ్రౌండ్ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** కారిడార్ **దక్షిణ:** సి6-జి10 ఫ్లాట్ **పడమర:** ఓపెన్ టు స్పేస్ **ఉత్తరం:** సి6-జి12 ఫ్లాట్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 4,52,171/- NPA Date : 15-03-2024 నోటీసు తేది: 03-10-2024

30) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి ఉప్పాడ బంగారమ్మ** భర్త: నరసింహరెడ్డి, డోర్ నెం.9-26-11, వార్డు నెం.49, రాజగిరి వారి వీధి, శ్రీనివాస మహల్, కొత్తపేట, విజయవాడ-1 **2) శ్రీమతి ఉప్పాడ బంగారమ్మ** భర్త: నరసింహరెడ్డి, బ్లాక్ నెం.బి01, ఫ్లాట్ నెం.యస్09, 2వ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-1 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/3, 268/4 లో గల 7.88 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం. 268/3, 268/4 గల 608 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 19 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.బి01, 2వ అంతస్తు, 365 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) సేల్ డీడ్: 5277/2022 ఈ దిగువ హద్దులలో **బి01 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.బి4, **పడమర:** బ్లాక్ నెం.బి2 **ఉత్తరం:** 9మీ॥ వైడ్ రోడ్డు, **యస్09 ఫ్లాట్ 2వ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** కారిడార్ **దక్షిణ:** బి1-యస్8 ఫ్లాట్ **పడమర:** ఓపెన్ టు స్కై **ఉత్తరం:** స్టేర్ కేస్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 3,90,830/- NPA Date : 17-03-2024 నోటీసు తేది: 03-10-2024

31) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి షేక్ అక్తరునీసా** భర్త: లియాకత్ అలి, డోర్ నెం.19-5-12, వార్డు నెం.49, స్కూల్ రోడ్, కంసాలి పేట, వన్ టౌన్, విజయవాడ-1 **2) శ్రీమతి షేక్ అక్తరునీసా** భర్త: లియాకత్ అలి, బ్లాక్ నెం.బి01, ఫ్లాట్ నెం.జి05, గ్రౌండ్ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) అసిస్టెంట్ కమీషనర్ సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/3, 268/4 లో గల 7.88 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం. 268/3, 268/4 గల 608 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 19 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.బి1, గ్రౌండ్ అంతస్తు, 365 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) సేల్ డీడ్: 3336/2022 ఈ దిగువ హద్దులలో **బి1 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.బి4, **పడమర:** బ్లాక్ నెం.బి2 **ఉత్తరం:** 9మీ॥ వైడ్ రోడ్డు, **జి05 ఫ్లాట్ గ్రౌండ్ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్పేస్ **దక్షిణ:** బి1-జి6 ఫ్లాట్ **పడమర:** కారిడార్ **ఉత్తరం:** బి1-జి4 ఫ్లాట్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 3,90,093/- NPA Date : 17-03-2024 నోటీసు తేది: 03-10-2024

(కొనసాగింపు)

32) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి సుర్ల సంతోషి** భర్త: హరిచంద్ర, 21-10/2-289, మధ్య కట్ట, విజయదుర్గ నగర్, గాంధీనగర్, విజయవాడ-3 **2) శ్రీమతి సుర్ల సంతోషి** భర్త: హరిచంద్ర, బ్లాక్ నెం.సి05, ఫ్లాట్ నెం.జి01, గ్రౌండ్ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెండెంట్ సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/1, 88/2 లో గల 31.76 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం. 268/1, 88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి05, గ్రౌండ్ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) ఈ దిగువ హద్దులలో **బి1 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.సి9, **పడమర:** బ్లాక్ నెం.సి6 **ఉత్తరం:** ఓపెన్ ఏరియా **జి01 ఫ్లాట్ గ్రౌండ్ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్పేస్ **దక్షిణ:** సి5-జి2 ఫ్లాట్ **పడమర:** కారిడార్ **ఉత్తరం:** ఓపెన్ టు స్పేస్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 4,48,332.16పై NPA Date : 10-04-2024 నోటీసు తేది: 03-10-2024

అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి -ఉయ్యూరు : గండిగుంటలో యువకుడు అనుమానస్పది స్థితిలో మరణించిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఉయ్యూరు పట్టణ పోలీసుల వివరాల ప్రకారం ఉయ్యూరుకు చెందిన చిందా మాధవ దత్తరాజు (30) బీటెక్ పూర్తిచేసి హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. బీటెక్ చదువుతున్న రోజులనుండి గండిగుంటకు చెందిన ఓయువతితో ప్రేమవ్యవహారం నడుస్తుంది. ఈనేపథ్యంలో ఇటీవల హైదరాబాదు నుంచి ఉయ్యూరు వచ్చిన మాదవదత్తరాజు శుక్రవారం గండిగుంటలో యువతి ఇంటికి వెళ్లాడు. రాత్రి కావడంతో ఆమె కుటుంబ సభ్యులు వెళ్లిపోమని చెప్పి ఇంటి తలుపులువేసుకుని తెల్లవారు జామున తలుపుతీసి చూడగా వరండాలో చీరతో స్లాబుకు ఉన్న హుక్కు కు ఉరివేసుకుని వేలాడుతూ కన్పించడంతో అతని తల్లికి ఫోన్ చేసి తెలియజేశారు. కుటుంబసభ్యులు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వవైద్య శాలకు త రలించి అనుమానస్పద మృతిగా కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రామారావు తెలిపారు. కాగా తనకుమారుడు ఆ యువతి ప్రేమించుకున్నారని పెళ్లిచేద్దామని కొ ద్దిరోజులక్రితం ఆమె ఇంటికి వెళ్లగా కొంత సమయం కావాలని ఆమె కుటుంబ సభ్యు లు అన్నారని మాదవదత్తరాజు తండ్రి రుక్మగతరాజు పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి చల్లపల్లి : స్థానిక మండల పరిధి లోని మంగళాపురం అడ్డరోడ్డు సమీపంలో 216 జాతీయ రహ దారిపై శనివారం జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. చిన్నా పురం గొల్లపాలెం గ్రామానికి చెందిన గొరిపర్తి నాగరాజు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా లారీ ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. స్థానికులు 108 అంబులెన్సుకు, పోలీసులకు సమాచారం అందచేశారు. అంబులెన్సు సిబ్బంది ఘటన స్థలికి చేరుకుని నాగరాజు మతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతిచెందిన నాగరాజు

ముగ్గురు పిల్లలు అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం కాలేఖాన్ పేట మంచినీటి కాలవ వార్పు దగ్గర నివసించే ఎస్‌టి కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం సుమారు 7.30 నిమిషాలకు ఇంటి నుంచి కాలెఖాన్ పేట మున్సిపాల్ స్కూలుకు వెళ్తాన్నామని చెప్పి స్కూలుకి వెళ్లకుండా తప్పిపోయారని వారి తండ్రి రాఘవులు శనివారం ఇనకుదురు పోలిస్ స్టషన్లో ఫిర్యాదు చేశారు. మొదటి తరగతి చదివే తుమ్మ దుర్గారావు, తుమ్మ శ్రీనివాసులతోపాటు అంగన్వాడీలో చదివే ఇంట్లో ఉండే మూడు సంవత్స రాల తుమ్మ నాగేశ్వరరావును కూడా తీసుకెళ్లారని పేర్కొన్నారు. వీరి తల్లి ఈ మధ్యనే మృతిచెందగా తండ్రి వ్యవసాయ కూలి పనులు చేస్తుంటాడు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చికుక్క స్వైరవిహారం

ప్రజాశక్తి-నాగాయలంక : నాగాయలంక బస్టాండ్ రోడ్లో పిచ్చి కుక్క స్వైర విహారం చేస్తూ అడ్డ వచ్చిన వారిని కరిచింది. ఇప్పటికి ఇద్దరిని కరవగా వారిని చుట్టుపక్కల వారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాగాయలంకలో వీధి కుక్కలు అధికంగా ఉండి వాహనదారులు పైన బాటసారుల పైన ప్రతిరోజు నిరుచుకుపడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ సిబ్బందికి సమాచారం అందించినా వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

33) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి బోయిడి కృష్ణవేణి** భర్త: మాల్యాద్రి, 77-51-1ఎ-11, దేవినేని గాంధీపురం, డిస్నిలాండ్ రోడ్ పక్కన, విజయవాడ-15 **2) శ్రీమతి బోయిడి కృష్ణవేణి** భర్త: మాల్యాద్రి, బ్లాక్ నెం.బి1, ఫ్లాట్ నెం.ఎఫ్02, 1వ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) అసిస్టెంట్ కమీషనర్ సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/3, 268/4 లో గల 7.88 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం. 268/3, 268/4 గల 608 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 19 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.బి1, 1వ అంతస్తు, 365 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) ఈ దిగువ హద్దులలో **బి1 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.బి4, **పడమర:** బ్లాక్ నెం.బి2 **ఉత్తరం:** 9మీ॥ వైడ్ రోడ్డు, **ఎఫ్02 ఫ్లాట్ 1వ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై **దక్షిణ:** బి1-ఎఫ్3 ఫ్లాట్ **పడమర:** కారిడార్ **ఉత్తరం:** బి1-ఎఫ్1 ఫ్లాట్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 3,89,997.98పై NPA Date : 17-03-2024 నోటీసు తేది: 03-10-2024

34) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి పెద్దిరెడ్డి వరలక్ష్మి** భర్త: రాంబాబు, 76-8/5-18, హనుమయ్య వీధి, క్రాంబే రోడ్, కామకోటి నగర్, భవానిపురం, విజయవాడ-12 **2) శ్రీమతి పెద్దిరెడ్డి వరలక్ష్మి** భర్త: రాంబాబు, బ్లాక్ నెం.సి08, ఫ్లాట్ నెం.యస్11, 2వ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-1 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/1, 88/2 లో గల 31.76 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం.268/1, 88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి08, 2వ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) ఈ దిగువ హద్దులలో **సి08 బ్లాక్ హద్దులు తూర్పు:** బ్లాక్ నెం.సి9 **దక్షిణ:** 9మీ॥ వైడ్ రోడ్డు, **పడమర:** 9మీ॥ వైడ్ రోడ్డు, **ఉత్తరం:** బ్లాక్ నెం.సి6 **యస్11 ఫ్లాట్ 2వ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** కారిడార్ **దక్షిణ:** సి8-యస్10 ఫ్లాట్ **పడమర:** ఓపెన్ టు స్కై **ఉత్తరం:** సి8-యస్12 ఫ్లాట్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 3,49,600/- NPA Date : 15-03-2024 నోటీసు తేది: 03-10-2024

35) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి కొండపల్లి స్వర్ణ రాణి** భర్త: తిరుపతి, 41-1/13-23, సత్యం గారి దొడ్డి, కృష్ణలంక, విజయవాడ-13 **2) శ్రీమతి కొండపల్లి స్వర్ణ రాణి** భర్త: తిరుపతి, బ్లాక్ నెం.బి1, ఫ్లాట్ నెం.టి08, 3వ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-1 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.268/3, 268/4 లో గల 7.88 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం. 268/3, 268/4 గల 608 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 19 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.బి1, 3వ అంతస్తు, 365 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) ఈ దిగువ హద్దులలో **బి1 బ్లాక్ హద్దులు తూర్పు:** 9మీ॥ వైడ్ రోడ్డు, **దక్షిణ:** బ్లాక్ నెం.బి4, **పడమర:** బ్లాక్ నెం.బి2 **ఉత్తరం:** 9మీ॥ వైడ్ రోడ్డు, **టి08 ఫ్లాట్ 3వ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** కారిడార్ **దక్షిణ:** బి1-టి7 ఫ్లాట్ **పడమర:** ఓపెన్ టు స్కై **ఉత్తరం:** బి1-టి9 ఫ్లాట్. సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 3,90,938.88పై NPA Date : 17-03-2024 నోటీసు తేది: 03-10-2024

36) **ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి పుసలపాటి మాధురి** భర్త: సువర్ణ, 77-69-3, రాధానగర్, సంతోషిమాత గుడి, పాయకపురం, విజయవాడ-15 **2)శ్రీమతి పుసలపాటి మాధురి** భర్త: సువర్ణ, బ్లాక్ నెం.సి06, ఫ్లాట్ నెం.టి02, 3వ ఫ్లోర్, YSR జగనన్న నగర్, జక్కంపూడి గ్రామం, విజయవాడ రూరల్ **3) సూపరింటెంట్ సర్కిల్-3 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ. **4) జోనల్ కమీషనర్ సర్కిల్-2 (రెవెన్యూ),** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా రిజిస్ట్రేషన్, నున్న సబ్-రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్, జక్కంపూడి గ్రామంలో మున్సిపల్ కార్పోరేషన్ సర్వే నెం.88/2 లో గల 23.88 సెంట్లు విస్తీర్ణం గల స్థలం **షెడ్యూల్-బి:** జక్కంపూడి గ్రామం, YSR జగనన్న నగర్‌లో సర్వే నెం. 88/2 గల 704 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 22 చ॥గ॥ల ఫ్లాట్ బ్లాక్ నెం.సి06, 3వ అంతస్తు, 430 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా కలిపి) ఈ దిగువ హద్దులలో **సి08 బ్లాక్ హద్దులు తూర్పు:** బ్లాక్ నెం.సి5, **దక్షిణ:** బ్లాక్ నెం.సి8, **పడమర:** ఓపెన్ ఏరియా **ఉత్తరం:** ఓపెన్ ఏరియా **టి02 ఫ్లాట్ 3వ ఫ్లోర్ హద్దులు : తూర్పు:** ఓపెన్ టు స్కై **దక్షిణ:** స్టేర్ కేస్ **పడమర:** కారిడార్ **ఉత్తరం:** సి6-టి1 ఫ్లాట్ సౌకర్యం-టిడ్కో-హెచ్.ఎల్, ది.21-09-2024 నాటికి బకాయి :రూ. 4,53,147.40పై NPA Date : 15-03-2024 నోటీసు తేది: 03-10-2024

అమ్మ / అయ్యా.

విషయం: సెక్షన్ 13(2) కింద నోటీసు సెక్యూరలైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(3)తో చదవబడింది

మీరు రుణగ్రహీతలు బెంజ్ సర్కిల్ శాఖ వారి నుండి పైన చెప్పబడిన రుణ సౌకర్యములను పొందియున్నారు. మీరు బకాయిలు/ వాయిదాలు/వడ్డీలు చెల్లించడంలో విఫలం అయినందున ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్ధక ఆస్తిగా పరిగణించబడినది.

తనఖాదారులు వాళ్ళ యెక్క డాక్యుమెంట్స్ పై సంతకం చేసియున్నారు. కావల్సిన రుణ పత్రాలను సదరు ఆస్తులపై సంతకం చేసినారు. సెక్షన్ 13(13) చట్టం కింద మీరు ఈ నోటీసును అందుకున్న దగ్గర నుండి బ్యాంకుకు సమాచారం లేకుండా అమ్మకము కాని మరి ఏ ఇతర చర్య కాని పాల్గొన రాదు. సెక్షన్ 13(8) SARFAESI చట్టం కింద సమయములో స్పందించినట్లు అయితే మీ ఆస్తులను విడిపించుకున్నే హక్కు కలదు.

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అన్నీ కోల్పోయాం... సాయం మాత్రం అందలేదు

- కన్నీటి పర్యంతమైన బుడమేరు వరద బాధితులు
- ఆఫీసుల చుట్టూ తిరిగినా ఒక్కరూ పట్టించుకోవడంలేదని ఆవేదన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : "వరదల కారణంగా సర్వం కోల్పోయాం... ఇప్పటి వనకు సచివాలయాల చుట్టూ, తహశీల్దారు కార్యాలయాల చుట్టూ... కలెక్టర్ కార్యాలయం చుట్టూ ఎన్నో సార్లు తిరిగి అర్జీలు పెట్టాం. అయినా ఇప్పటి వరకు పైసా కూడా రాలేదు. ప్రతిసారీ వస్తుంది... చూస్తాం...చేస్తాం... అనే వారే తప్ప మాకు సహాయం చేసే వారు ఎవరూ లేరు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పినా ఇప్పటి వరకు మాకు ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదు. మ్యాపింగ్ కాలేదని చెబుతున్నారు తప్ప ఒక్కరూ పట్టించుకోలేదు. ఇలా అయితే మా బతుకులు రోడ్డున పడినట్లే" అని విజయవాడ నగరంలోని బుడమేరు వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సాయం అందక తీవ్ర ఆందోళనలో ఉన్నామని వాపోయారు. నగరంలోని శ్రీ శ్రీ భవన్లో శనివారం సిపిఎం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సింగ్‌నగర్‌కు చెందిన పలువురు బుడమేరు వదర ముంపు బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.

వరద బాధితులతో సిహెచ్.బాబూరావు

ఆరు సార్లు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగా : కురగండి డానియేలు

వరద కారణంగా మా కుటుంబం రోడ్డున పడింది. సర్వస్వం కోల్పోయాం. ప్రభుత్వం సాయం అందిస్తుందని చెప్పారు. కానీ ఇప్పటికీ ఎటువంటి సాయం అందలేదు. కలెక్టర్ కార్యాలయంలో ఆరుసార్లు అర్జీలు పెట్టాను. ప్రతిసారీ ఈసారి వస్తుందని చెప్పారే తప్ప పట్టించుకున్న వారు లేరు. అధికారులు మీ ఇంటికి వస్తారని చెబుతున్నా ఎవరూ రాలేదు. ఇప్పటికైనా మాకు ప్రభుత్వం నుండి సాయం అందేలా చూడాలని అధికారులను కోరుకుంటున్నాం.

సర్వస్వం కోల్పోయాం : షేక్ మౌలాలి

మాది సింగ్‌నగర్ పాత రాజేశ్వరిపేట. బుడమేరు వదర కారణంగా మొత్తం నష్టపోయాం.



ఇంట్లో వస్తువులన్నీ పాడయ్యాయి. వాటిని తిరిగి కొనుక్కోలేని పరిస్థితి. కలెక్టర్ కార్యాలయానికి, తహశీల్దారు కార్యాలయా నికి, సచివాలయాలకు తిరగని రోజు లేదు. ఎన్నిసార్లు వెళ్లినా సాయం మాత్రం అందలేదు.

మమ్మల్ని పట్టించుకోవడం లేదు : సత్యనారాయణ

అధికారులు ఇంటింటికీ వచ్చి రాసుకుని వెళ్లారు. మీకు సహాయం అందుతుందని చెప్పారు.కానీ

ఇప్పటి వరకు పట్టించుకున్న వారు లేరు. ఎన్నోసార్లు ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పిల్లలు కూడా పాఠశాలలకు వెళ్లడంలేదు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎవరూ ఆదుకోవడం లేదు.

కనీసం దరఖాస్తు పరిశీలించడంలేదు : ఎం.రమేష్‌బాబు

బ్యాంకు ఖాతాలో డబ్బులు పడతాయని అధికారులు చెబుతున్నా ఇప్పటి వరకు పడలేదు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా అధికారులు కనీసం దరఖాస్తును పరిశీలించడం లేదు. ఇప్పటికైనా మాకు సాయం అందించాలి.

మ్యాపింగ్ కాలేదని చెబుతున్నారు : జె.రాంబాబు

వరదల కారణంగా సింగ్‌నగర్లోని మా రేకుల షెడ్డు మొత్తం మునిగిపోయింది. కట్టుబట్టలతో బయటకు వచ్చేశాం. పదిరోజులకుపైగా బయటే ఉన్నాం. ఇప్పుడు ఇంటి పనులు చేయించుకోవడానికి కూడా డబ్బుల్లేవు. కుటుంబం గడవడానికి కూడా తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

అధికారులు నాలుగుసార్లు వచ్చారు : ఎం.లక్ష్మణరావు

ఇప్పటికి అధికారులు నాలుగు సార్లు వచ్చి చూశారు. రాసుకుని వెళ్లారు. కానీ సాయం మాత్రం రాలేదు. మాది సింగ్‌నగర్ ప్రాంతం. మ్యాపింగ్ కాలేదని, అందుకే డబ్బులు రాలేదని చెబుతున్నారు.

ఫోన్‌కు మెసేజ్ వచ్చిది, కానీ డబ్బులు రాలేదు : కాకర సోని

వరద కారణంగా మొత్తం కోల్పోయాం. ఆర్థిక సాయం అందుతుందని ఫోన్‌కు సమాచారం వచ్చింది. కానీ ఇప్పటి వరకు అందలేదు. ఎందుకురాలేదని అడిగితే మాకు తెలియదని, చూసి చెబుతామని అధికారులు సమాధానం ఇస్తున్నారు. నెల రోజులుగా ఇదే విషయం చెబుతున్నారు తప్ప ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదు.

44వ డివిజన్లో టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - భవానీపురం : నాలుగు స్తంభాల సెంటర్ వద్ద 44వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కే నాగుల్ మీరా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. టిడిపి పశ్చిమ నియోజకవర్గం టిఎన్‌టియుసి గౌరవ అధ్యక్షులు కాంద్రేకుల రవీంద్ర మాట్లాడుతూ కేవలం రూ.100 టిడిపి సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల బీమా లభిస్తుందని చెప్పారు. సభ్యత్వ నమోదును 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, 52 డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ప్రారంభించారు. టిడిపి సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, బొడ్డుపల్లి లక్ష్మీ, క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

9న 'మేడ్' రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - భవానీపురం : దళితల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 9న మేడ్ రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యాధరపురంలోని వర్ల రామయ్య క్యాంపు కార్యాలయంలో మోడల్ అసోసియేషన్ అఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఎపి 'మేడ్' రాష్ట్ర 7వ మహాసభ కరపత్రం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ జాతీయ కార్యదర్శి వర్ల రామయ్య శనివారం ఆవిష్కరించారు. మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ గత 7 సంవత్సరాల నుండి దళిత ఉద్యోగుల కొరకు 'మేడ్' చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.

వాకథన్‌లో పాల్గొన్న యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ భాస్కర్‌రావు, శ్రీధర్ తదితరులు

అవినీతికి వ్యతిరేకంగా వాక్‌థాన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అవినీతి అనేది సమాజానికి శాపంగా మారిందని, దాన్ని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని విజయ వాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ ఎమ్.శ్రీధర్ తెలిపారు. విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు 2024లో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఈ వాకథాన్ కార్యక్రమాన్ని విజయవాడ జోనల్ హెడ్ పివిఎన్ భాస్కర్‌రావు, రీజనల్ హెడ్ ఎమ్.శ్రీధర్ జెండా ఊపి ప్రారంభించారు. బి.ఆర్.టి.ఎస్.రోడ్‌లో శనివారం బ్యాంక్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వాక్‌థాన్ ర్యాలీలో సిబ్బంది చురుగ్గా, ఉత్సాహంగా పాల్గొన్నారు. జోనల్ హెడ్ సివిఎన్ భాస్కర్‌రావు, రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవినీతికి వ్యతిరేకంగా వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించడం కోసం వాక్‌థాన్ నిర్వహించడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డెప్యూటీ జోనల్ హెడ్స్ శారదా మూర్తి, ఎమ్.ఎస్. రామారావు, డిప్యూటీ రిజినల్ హెడ్స్ హరీష్ బేతా, ఐ.ఎస్.ఎస్. మూర్తి, ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్తగా సురేష్

ప్రజాశక్తి - గంపలగూడెం : జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ సురేష్‌కు పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అదనపు బాధ్యతలు అప్పగించారు. తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్తగా మేడా సురేష్ ఉన్నారు. ఇకనుండి రాష్ట్ర పదవితో పాటు నియోజకవర్గ బాగోగులు సురేష్ చూసుకోనున్నారు.

ఉపాధ్యాయులకు సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలి

యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య

ప్రజాశక్తి - జి.కొండూరు : ఉపాధ్యాయులకు సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జి.కొండూరు మండల మహాసభ శనివారం స్థానిక ప్రైమరీ పాఠశాలలో అధ్యక్షులు ఏ.భరత్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సుందరయ్య మాట్లాడుతూ ఐఆర్ 30 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కృష్ణా - గుంటూరు గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రజా సంఘాల బలపరచిన పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈనెల 6వ తేదీలోగా ఎంఎల్‌సి ఓట్లను నమోదు చేసుకోవాలని గ్రాడ్యుయేట్లకు సూచించారు. యాభై ఏళ్ల యుటిఎఫ్ చరిత్రలో

అధ్యక్షులు ఎ.భరత్

ప్రధాన కార్యదర్శి ఎం.లలితశ్రీ

అనేకమంది త్యాగాల ఫలితంగా బలమైన సంఘంగా రూపుదిద్దుకుందన్నారు. సంఘాన్ని మరింత పటిష్టం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల పరిశీలకులు కె.గంగరాజు మాట్లాడుతూ అన్ని సమస్యలపై సమిష్టిగా పోరాడాలన్నారు. ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొ న్నారు. మహాసభలో

మాట్లాడుతున్న సుందరయ్య

ఎం.లలితశ్రీ కార్యకలాపాల నివేదిక, కోశాధికారి వి.రాంబాబు ఆర్థిక నివేదిక ప్రవేశ పెట్టారు. అనం తరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఐ.రామారావు, అధ్యక్షులుగా ఎ.భరత్, ప్రధానకార్యదర్శిగా ఎం.లలితశ్రీ ఎన్నికయ్యారు. మండల కార్యదర్శులుగా ఏడుగురిని, జిల్లా కౌన్సిలర్లుగా ఆరుగురిని ఎన్నుకున్నారు.

టిటిడి బోర్డులో బ్రాహ్మణులకు చోటెందుకు లేదు ?

మాజీ ఎంఎల్ఎ, వైసిపి సెంట్రల్ ఇన్చార్జి మల్లాది విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు బ్రాహ్మణ సామాజిక వర్గమంటే చిన్నచూపని మాజీ ఎంఎల్ఎ, వైసిపి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఇన్చార్జి మల్లాది విష్ణు విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో ఒక్క బ్రాహ్మణుడికి కూడా చోటు కల్పించలేదని పేర్కొన్నారు. దేవస్థానం బోర్డుల్లో బ్రాహ్మణులకు స్థానం కల్పిస్తామని చెప్పిన కూటమి నేతలు...అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి, సిఎం చంద్రబాబు వైఖరి మాటలెక్కువ, పని తక్కువ అన్నట్లు ఉందని పేర్కొన్నారు. మంత్రివర్గ సమావేశాల్లో, జిఒల్లో గొప్పలు చెప్పుకోవడం తప్ప 2024, 2019, 2014 ఎన్నికల్లో ఒక్క నియోజకవర్గంలో కూడా బ్రాహ్మణులు పోటీ చేయాడానికి అవకాశం కల్పించలేదని విమర్శించారు. 600 మంది వేదపడింతులకు రూ.3వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తున్నట్లు దేవాదాయ కమిషనర్ చెప్పారని, అయితే వీరి స్కాలర్‌షిప్‌కు తీర్మానం చేసింది గత వైసిపి ప్రభుత్వ హయాంలోనని గుర్తుచేశారు. తీర్మానం చేయడమే కాకుండా నిధులు కూడా విడుదల చేసిందని తెలిపారు. బ్రాహ్మణులకు టిటిడిలో చోటు కల్పించని విషయాన్ని పక్కదారి పట్టించడానికి స్కాలర్‌షిఫ్ ఇస్తున్నట్లు ప్రకటించారని విమర్శించారు.

సిఎస్ఐ చర్చి నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేమహమ్మద్ పేట గ్రామంలో నిర్మాణంలో గల సిఎస్ఐ చర్చి నిర్మాణం కొరకు శనివారం గ్రామానికి చెందిన కూచిపూడి చిట్టిబాబు, వారి కుమారుడు రూ.10 వేలు చర్చి కమిటీ వారికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు మాట్లాడుతూ చర్చి నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా తమకు సహకరించాలని కోరారు. కమిటీ సభ్యులు కూచిపూడి సుధాకర్, అశోక్ పాల్గొన్నారు.

విలియంపేటలో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 14వ వార్డు విలియంపేటలో అధికారులు, నాయకులతో కలిసి ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కమిషనర్ రామ్మోహన్, మైనేని రాధాకష్ణ, కౌన్సిలర్ నకిరేకంటి వెంకట్ పాల్గొన్నారు.

నందిగామ నియోజకవర్గ సమన్వయకర్తగా మందా

ప్రజాశక్తి - కంచికచర్ల : కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ సమన్వయకర్తగా మందా వజ్రయ్య నియమితులయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల శనివారం నియామక ఉత్తర్వులు అందజేసినట్లు వజ్రయ్య తెలిపారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నందిగామ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే.

సూపర్ సిస్టర్స్

- కత్తి తిప్పి.. పతకాలు పట్టి...
- జాతీయస్థాయిలో రాణిస్తున్న ప్రత్యూష, ప్రియూష

ప్రత్యూష

ప్రజాశక్తి-గన్నవరం : కత్తి పట్టి బరిలోకి దిగితే రావా ల్సిందే పతకాలు... ఇదీ గన్నవ రానికి చెందిన ప్రత్యూష, ప్రియూష సిస్టర్స్ ప్రతిభ. గన్నవరం మండలం బుద్దవరం గ్రామ పంచా యతీ శివారు దావాజీగూడెం గ్రామంలో జన్మించిన ధనాల ప్రత్యూష, ప్రియూష సిస్టర్స్ కత్తి సాములో ఆరితేరారు. వారు కత్తి పడితే ఏ పోటీలలో నైనా పతకాలతో తిరిగి రావా ల్సిందే. ధనాల నాగ ప్రత్యూష ఇప్పటి వరకు ఆరు సార్లు ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున తన సత్తా చాటుతోంది. కృష్ణాజిల్లా కలెక్టర్ చే రెండు సార్లు మచిలీపట్నంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం రోజు సత్కారం అందుకుంది. అలాగే అప్పటి గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహాన్ , కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్పన్ ఉప్పాల హారిక, పోలీస్ అడిషనల్ సూపరిం టెండెంట్ మురళీ కృష్ణతో అభినందనలు పొందింది. మణిపూర్, హర్యా నా, అస్సాం, జమ్మూ కాశ్మీర్, మహా రాష్ట్ర, ప్రస్తుతం ఈ నెల 6 వ తేదీ నుండి ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీ లలో పాల్గొనేందుకు జమ్మూకు సిద్ధమవుతోంది.

యల్‌కేజి నుండి పదవ తరగతి వరకు గన్నవరం వియస్‌యస్‌టి. జాన్స్ హై స్కూల్‌లో విద్య నభ్యసించిన ప్రత్యూష ఇంటర్ విద్య విజయవాడ లో డిగ్రీ యస్. ఆర్.ఆర్అండ్ సి.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రధమ సంవత్సరం డిగ్రీ చదువుతుంది. క్రమ శిక్షణ పట్టుదల కలిగిన ప్రత్యూష తండ్రి గన్నవరం వ్యాయామ విద్య సహాయకులు నాగరాజు వద్ద శిక్షణ పొందుతూ క్రీడల లో రాణిస్తోంది. రాష్ట్ర స్థాయిలో జరిగిన 20 పోటీలలో పాల్గొని పసిడి, రజత, కాంస్య పతకాలు అందుకుని జాతీయ స్థాయిలో నైపుణ్యం ప్రదర్శిస్తోంది. భవిష్యత్తులో డాక్టర్ చదువుకుని వైద్యురాలు గా గ్రామీణ ప్రాంతప్రజలకు సేవ చేయాలని భావిస్తున్నట్లు ప్రత్యూష మనసులోని మాట తెలిపింది.

మెరుపు వేగంతో పీయూష.

ఎడమ చేతి వాటంతో ముందుకు వేగంగా కదిలే ప్రియూష ఆట తీరు ప్రేక్షకులను మంత్ర ముగ్ధలను చేస్తుంది. ఇప్పటి వరకు ఆరు సార్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఈ క్రీడా కారిణి జిల్లా కలెక్టర్ చే జాతీయ క్రీడా దినోత్సవం రోజు ప్రశంలను అందుకుంది. అలాగే కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక, గన్నవరం మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్, పోలీస్ అడిషనల్ సూపరిం టెండెంట్ మురళీ కృష్ణ చే అభినందనలు అం దు కుంది. మహారాష్ట్ర, కేరళ, జమ్మూ, గుజరాత్ , మహా రాష్ట్ర, ఇప్పు డు జమ్మూ కాశ్మీ రులో జరుగబోవు పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ -17 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ప్రియూష సిద్ధమవు తోంది. యల్‌కేజి నుండి ప్రస్తుతం 10వ తరగతి గన్నవరం సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో విద్య నభ్యసి స్తుంది. సాధించాలనే తపన, లక్ష్య సాధన కలిగిన ప్రియూష సివిల్ సర్వీసెస్ ద్వారా ఐఏయస్ చేసి ప్రజలకు సేవలందించాలని ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రియూష గత ఏడాది పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ -17 హ్యాండ్ బాల్ పోటీలలో కష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించి రజత పతకం కైవసం చేసుకుంది. మరలా ఈ ఏడాది అండర్ -17 హ్యాండ్ బాల్ కృష్ణా జట్టుకు కూడా ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ ఫెన్సి ంగ్ సంఘం అధ్యక్షులు దొంతు నాగేశ్వరావు, ఉపాధ్య క్షులు నాగం సతీష్ బాబు, కార్యదర్శి కృష్ణమోహన్ లు, గన్నవరం సెయింట్ జాన్స్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ కుమార్ల ప్రోత్సాహం ఎంతగానో ఉంది. ఇలాంటి వారికి ప్రభుత్వం సహకారం అందించాల్సిన అవసరం ఉంది.

పీయూష

విద్యార్థికి సాయం అందిస్తున్న దృశ్యం

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తోటవల్లూరు : సుధీర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత నూకల లింగమూర్తి మనవడు నూకల వంశీకష్ణ పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థికి ఐదువేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. సామాన్య స్థాయిలో ఉన్న విద్యార్థులు సైతం తమ జీవితంతో పాటు కుటుంబాన్ని కూడా అత్యున్నస్థితికిచేర్చే శక్తి చదువు ద్వారా మాత్రమే ఉందని సుధీర్ టింబర్స్ అధినేత నూకల వెంకట సాంబశివరావు అన్నారు. ఉయ్యూరు ఏ.జి అండ్ ఎస్. జి.సిద్దార్థ కళాశాల లో యం.యస్.సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న యం.డి.సులేమాన్ అనే విద్యార్థికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కీ.శే.నూకల లింగమూర్తి శ్రీమతి వెంకట సుబ్బమ్మ సంస్మరణ విద్యా ప్రోత్సాహ కానుకగా అందచేశారు. వంశీ కష్ణ ,సాంబశివరావు లు చెక్కును సులేమాన్ కు అందజేశారు. పలు సంవత్సరాలుగా వందల మంది విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పుస్తకాలు విద్యా అవసరాలకు భారీగా ఆర్థిక సాయం చేస్తున్నారు. చదువుతో వ్యక్తులు ఎదుగుతారు అందుకు పేదరికం అడ్డు కాకూడదని తమ వంతు సహాయం చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని నూకల వెంకట సాంబశివరావు అన్నారు.

హెల్మెట్ ధరించాలని బైక్ ర్యాలీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రహదారి ప్రమాదం అంటే మనిషి రోడ్డుపై పడడం కాదని కుటుంబం రోడ్డుపై పడడం అని, కాబట్టి హెల్మెట్‌ను భారంగా కాకుండా బాధ్యతగా ధరించాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. 'హెల్మెట్ పెట్టు ప్రాణాలు నిలుపుకో' అన్న నినాదంతో హెల్మెట్ ధారణ ఆవశ్యకతను తెలియజేస్తూ కష్ణాజిల్లా పోలీసులు శనివారం మచిలీపట్నంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ప్రారంభించారు. ఎస్పీ గంగాధర రావు కూడా హెల్మెట్ ధరించి బుల్లెట్ బండిని నడిపి హెల్మెట్ ధారణ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కోనేరుసెంటర్ నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్, లక్ష్మీటాకీస్, జడ్పీ సెంటర్, చిలకలపూడి, పరాసుపేట, రామానాయుడు పేట, తోటవారితుళ్ల సెంటర్ మీదుగా తిరిగి కోనేరుసెంటర్ కు చేరుకుంది. ఈ ర్యాలీలో మచిలీపట్నం సబ్ డివిజన్ లోని పోలీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి కషి చేసిన ఇంచార్జ్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి.సత్యనారాయణ బందరు డిఎస్పి ఎం.డి.అబ్దుల్ సుభాన్ , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివకుమార్ ఇతర పోలీసు అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్పి గంగాధరరావు, పోలీసులు

ఉద్యోగాలకు 25 మంది ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ జిల్లా ఉపాధి కల్పన శాఖ డిఆర్డిఏ సీ డా ఫ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో 25 మందిని కంపెనీల ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం, జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి డాక్టర్ పి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో 50 మంది హాజరు కాగా అందులో 25 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో నేషనల్ కెరీర్ సర్వీస్ యంగ్ ప్రొఫెషనల్ ఎస్ జె రాజు, కళాశాల స్కిల్ హబ్ ఇంచార్జ్ ముత్యాల వెంకటేశ్వరరావు, ఏపీ ఎస్ ఎస్ డి సి సంస్థ సిబ్బంది జి పథ్వీజ తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ బస్టాండ్ ఎదురుగాగల ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఈనెల 1వ తేదీన ప్రారంభమైందని 3వ తేదీ ఆదివారం వరకు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ వైద్యశిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని న్యూరో సర్జన్ డాక్టర్ ఈడ్పుగంటి రాజ్యలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి సుమారు వెయ్యిమందికి పైగా ప్రజలు విచ్చేసి వైద్యసేవలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తమ తండ్రి ఈడ్పుగంటి వెంకటరామయ్య 9వ వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడాది 3రోజుల పాటు ఈవిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజులు ఓపి చూపించుకున్న వారికి అన్ని ఆపరేషన్‌లు ఉచితంగా చేస్తామన్నారు. ముఖ్యంగా మోకాలు మార్పిడి గురించి చాలామంది పేషెంట్‌లు ఉన్నారని వారికి టైటానియం క్వాలిటీతో మోకాలు మార్పిడి ఆపరేషన్‌లు చేస్తున్నామన్నారు. ఈ ఆపరేషన్‌ను ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఉచితంగా చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈడ్పుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు ఈడ్పుగంటి రాజ్యలక్ష్మి

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ప్లెక్సీలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ డిఎస్పి పి.మురళీధర్ హెచ్చరించారు. శనివారం అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్లెక్సీల ఏర్పాటుకు పంచాయతీ విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవాలన్నారు. ఇతరుల సమూహాల వర్గాల మనోభావాలు దెబ్బతీసేలా ప్లెక్సీలు వేయిస్తే వాటిని తయారు చేయించే వారితో పాటు బుద్ధించే వారిపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. శాంతి భద్రతలకు వివాదం కలిగించే ప్లెక్సీలు ఏర్పాటు చేయరాదని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా వేడుకలకు అనుమతి తీసుకొని ఏర్పాటు చేసుకునే ప్లెక్సీలు సందర్భం పూర్తికాగానే తొలగించాలని స్పష్టం చేశారు. సమస్యలు సష్టించే ప్రదేశాల్లో ప్లెక్సీలో ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని ఇప్పటికే సంబంధిత శాఖలకు లేఖలు రాసినట్లు డీఎస్పీ తెలిపారు. శాంతి భద్రతలకు విహాదం కలిగించేలా పదేపదే ప్లెక్సీలు ఏర్పాటు చేసే వారిపై చట్టపరంగా రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐలు యువకుమార్ ఈశ్వరరావు ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు

వాడీవేడిగా మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండల పరిషత్ సమావేశం శనివారం వాడి వేడిగా సాగింది. ఎప్పుడూ లేని విధంగా నాలుగు గంటల పాటు కొనసాగింది. వైసిపి ప్రజాప్రతినిధులు వేసిన ప్రశ్నలకు, వైస్ ఎంపీపీ, పలువురు ఎంపీటీసీ సభ్యులు, ధీటుగా.. ఘాటుగా.. సమాధానాలు ఇవ్వడంతో వాడీవేడిగా జరిగింది. ఎంపీపీ అనగాని రవి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం జరిగింది. శాఖల వారీగా జరిగిన పనుల వివరాలపై అధికారులు సమీక్ష జరిపారు. ఎంపీపీ అనగాని రవి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు అందరినీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులను కోరారు. రాజకీయ పార్టీలు చూడకూడదని అన్నారు. అనంతరం జడ్పిటిసి సభ్యురాలు ఎలిజిబెత్ రాణి మాట్లాడుతూ గ్రామాల్లో మద్యం షాపులు నిబంధనలకు విరుద్ధంగా పెట్టారని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎంపీటీసీ సభ్యుడు పడమట పాండురంగారావు కల్పించుకుని.. ప్రభుత్వ నిబంధనలకు లోబడే పెట్టారని, దీనిపై రాజకీయం చేయొద్దంటూ సమాధానం ఇచ్చారు. జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు ఎండి. గౌసాని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం బాగోడం లేదన్నారు. వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్ మాట్లాడుతూ వైసిపి ప్రజాప్రతినిధులు కావాలని విమర్శలు చేయడం సరికాదని సమాధానం ఇచ్చారు. అనంతరం సభ్యులందరూ గతంలో చేసిన పనులకు సంబంధించిన తీర్మానాలు రద్దు చేసి, కొత్త ప్రతిపాదనలు ఓకే చేశారు. ఇకనుంచి గ్రామాల్లో మండల పరిషత్ నిధులతో ఏ పనులు జరిగినా ఎంపీటీసీ సభ్యుడు ప్రమేయం ఉండాలని, అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : నేటి యువత, విద్యార్థులు సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉంటే గుండెపోటు వచ్చిన వారిని బతికించవచ్చునని ఆరోగ్య భారతి కార్యవర్గ సభ్యులు డాక్టర్ వంగర శేషగిరిరావు తెలిపారు. శనివారం అవనిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య భారతి ఏర్పాటు చేసిన సిపిఆర్ పై అవగాహన కార్యక్రమంలో శేషగిరిరావు పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాద్రి రవీంద్రబాబు అధ్యక్షతన జరిగిన సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ అవగాహన సదస్సులో ప్రాక్టికల్గా మ్యాన్కిన్ పై చేసి చూపించారు. పలువురు విద్యార్థులలో అవగాహన కల్పించడంతోపాటు వారి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారతి కష్ణాజిల్లా అధ్యక్షులు డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు మునగాల ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలపై నిరసన

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రభుత్వం ప్రజలపై భారం మోపాలని చూస్తుందని ఛార్జీల సర్దుబాటును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చీమలపాడు గ్రామంలో విజయవాడ జగదల్ పూర్ జాతీయ రహదారిపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలపై అనేక విధాలుగా భారాలు మోపుతుందని నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడానికి ప్రభుత్వం చూస్తుందని ఆయన ఆరోపించారు. 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు విద్యుత్ ఛార్జీల పెంపుదలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఆ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయ కులు పి.ఆనందరావు ఎ.అమ్మిరెడ్డి పి.వెంకటేశ్వరరావు, కోటి రెడ్డి రాధాకృష్ణ, లక్ష్మయ్య ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చీమలపాడు మెయిన్ సెంటర్లో విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

గ్రామ సింహాలతో బెంబేలు

ప్రజాశక్తి - తిరువూరు : దొంగల అలజడిని, గుర్తుతెలియని వ్యక్తులు వచ్చినప్పుడు పసిగట్టి వెంటపడే గ్రామ సింహాల (కుక్కలు)ను చూసి ప్రజలు నేడు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడబడితే అక్కడ గుంపులు గుంపులుగా రోడ్లపై, ఇళ్ల మధ్య సంచరిస్తూ ప్రజలను ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా తిరువూరు పట్టణంలో కూడా వీధి కుక్కల బెడద తీవ్రమైంది. వీటి దాడిలో పలువురు పిల్లలు, పెద్దలు, వృద్ధులు సైతం గాయాల పాలవుతున్నారు. అసలే కోతుల బెడదతో ఆందోళన చేస్తున్న ప్రజలు వీధి కుక్కలను చూసి భయాందోళన చెందుతున్నారు. ఎటువైపు వెళ్లే అటు కుక్కలు పదుల సంఖ్యలో రోడ్లపై సంచరించడంతో వాహనదారులు సైతం ప్రమాదాలు గురవుతున్నారు గతంలో నగరపంచాయతీ అధికారులు వీధికుక్కలను పట్టి ఊరికి దూరంగా వదిలిపెట్టేవారు. జంతుకారుణ్య చట్టాల ననుసరించి వీధికుక్కలను తాము పట్టుకునే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. పాత తిరువూరు, మధిరరోడ్డు, శాంతినగర్, జన్మభూమి రోడ్డు, రాజుపేటలలో కుక్కల బెడద అధికంగా ఉన్నందున అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - వీరులపాడు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామిశెట్టి మౌనికకి సిఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య శనివారం అందజేశారు. సౌమ్య మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కాపా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ, సందర్శనపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు వ్యవసాయ పరిశోధన స్థానం, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ నెలలోని వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిక్షణ, సందర్శన నవంబర్ నెల కార్యాచరణ కార్యక్రమంపై మండలంలోని గరికపాడు వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. ఎస్.కృష్ణంరాజు నవంబర్ నెలలో వరి, ప్రత్తి, మిర్చి, పసుపు, అపరాలలో ఆశించే పురుగులు, వాటి తెగులు వాటి యాజమాన్యం పద్ధతుల మీద జిల్లాలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణమ్మ మాట్లాడుతూ రబీ పంట బీమా 20204 - 25 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్. కె.అచ్యుత రాజు మాట్లాడుతూ సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన అపరాలు, నూనె గింజల ఆవశ్యకత గురించి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్తలు, జిల్లా సహాయ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అధికారులు వ్యవసాయ, ఉద్యానవన అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను జన్మదినం సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు శనివారం పట్టణంలోని పలు ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులైన మేడపురెడ్డి కృష్ణ నాయుడు, యనమల సింధు పట్టణంలోని సాయిబాబా ఆలయం వద్ద యాచకులకు, పోలీస్ కోటర్స్ వద్ద ఉన్న అనాధ ఆశ్రమంలోని వృద్ధులకు, వై.వై.కాలనీలో పలువురు నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు.

ఆవుల యజమానులకు జరిమానా

ప్రజాశక్తి విస్సన్నపేట : విస్సన్నపేటలో ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తూ రోడ్లపై సంచరిస్తున్న ఆవులను స్థానిక ఏ.కొండూరు రోడ్‌లో ఉన్న గోకులానికి తరలించినట్లు ఇన్ఛార్జి ఇఒపిఆర్‌డి విస్సన్నపేట గ్రామపంచాయతీ ఇఒ కె.హరికృష్ణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకులంలో ఉన్న ఆవుల యజమానులు ఒక్కొక్క ఆవుకి రూ.500 రూపాయలు జరిమాన కట్టాలన్నారు. రోజులు గడిచే కొద్దీ ఒక్కొక్క రోజుకు రూ.200లు అదనంగా జరిమానా విధిస్తామన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందనని ఆవుల రైతులు గమనించాలన్నారు. తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణి ఎంపిడిఒ చిన్న రాట్నాలు వీఆర్ఒ పాండు ఎస్ఐ సక్రు పాల్గొన్నారు.

మండలంలో 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎన్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా వెల్త్ వెల్నెస్ సెంటర్లో దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి అన్ని వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. నెల రోజులకు మందులిస్తున్నట్లు తెలిపారు. ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగి వాహనాలు నడిపితే జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో ప్రతిరోజూ వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 2 నుండి ఈనెల 2వ తేదీ వరకు నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాల్లో ప్రతి రోజు రాత్రి సమయాల్లో ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించి 249 మంది మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. వారిని సంబంధిత న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా సంబంధిత న్యాయస్థాన గౌరవ న్యాయమూర్తులు ఆర్.వి.శర్మ, లెనిన్ బాబు 40 మందిలో ఒక్కొక్కరికి రూ.15,వేలు మిగిలిన 209 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు.

అండర్-19 క్రికెట్ జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణానికి చెందిన టి.వరుణ్ సాత్విక్, ఎస్.రాజేష్ ఆంధ్ర రాష్ట్ర అండర్ 19 మల్టీ డేస్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. వీరిని శనివారం పట్టణంలోని జి.వి.జె బాయ్స్ హైస్కూల్లో గల బివి సాగర్ మెమోరియల్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య అభినందించారు. బిసిసిఐ ఆల్ ఇండియా కూచ్ బీహార్ ట్రోఫీ ఈనెల 6వ తేదీ నుండి డిసెంబర్ 6 వరకు జరుగనుంది. ఈ ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు వరుణ్ సాత్విక్ (బ్యాటర్ గాను), రాజేష్ (ఆఫ్ స్పిన్నర్) గానూ ఆడతారని కోచ్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్రావు, పట్టణ టిడిపి సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, సుధీర్, జానీ, సూర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సైబర్ మోసాలకు సంబంధించిన మీటింగ్ మినిట్స్ కాపీని శనివారం పట్టణంలోని పిఎస్ పరిధిలోని 14 బ్యాంకులకు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా సైబర్ మోసాలపై పలు సూచనలను బ్యాంకుల వారికి వివరించి, అదే విషయాన్ని తమ ఉద్యోగులకు వివరించాలని కోరారు. వినియోగదారుల అవగాహన కోసం నోటీసు బోర్డులో ప్రదర్శించాల్సిన కాపీని ఉంచాలని వారు అభ్యర్థించారు. **తిరువూరు :** తరచూ నేరాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల లిస్టును పోలీ సులు బ్యాంక్ మేనేజర్లకు అందజేశారు. తిరువూరు గిరిబాబు ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బం దితో కలిసి శనివారం తిరువూరు పట్టణంలోని అన్ని బ్యాంకులకు వెళ్లి సైబర్ మోసాలకు సం బంధించిన మినిట్స్ కాపీని ఆయా మేనేజర్లకు అందజేశారు. నేరగాళ్లు ఫోన్‌పే వల్లే ఉండే యా ప్ ద్వారా ఫోన్‌పే చేసినట్లు చూపించి వారి ఖాతాల్లోకి బదిలీ చేసుకుంటున్నారని చెప్పారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాలు మండలం మొత్తం ఏర్పాటు చేయాలని కోరుతూ విస్సన్నపేట రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గద్దల రామకృష్ణ పులిబళ్ళ ఏడుకొండలు ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణికి వినతిపత్రం అందించారు. మండలంలో వరి పంట కోతలకు అనుకూలంగా ఉన్నాయని మండలంలో పలుచోట్ల మిషన్లతో సహాయంతో వరి కోతలు ప్రారంభించారని అన్నారు. ధాన్యం కొనుగోలు ద్వారా రైతులను దళారుల నుంచి కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో రెండు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని మిగతా చోట్ల కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ తిరువూరు ఆదనపు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 111/2024

బిట్వీన్:–
మెస్సర్స్ స్టేట్‌బ్యాంక్ అఫ్ ఇండియా, గంపలగూడెం రిప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ... వాది
మరియు
కంచర్ల ఏసు, తండ్రి: పుల్లయ్య
హిందువు, వ్యవసాయం, 65 సం.లు
గార్లపాడు, గంపలగూడెం మండలం. .... ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదికి అమలు జరుగవలసిన దావా సమన్లు పత్రికా ముఖంగా ప్రచురణ పరిపించమని శ్రీ కోర్టువారు ఉత్తర్వులు దయచేయించి నారు. వాయిదా రోజు అనగా ది. 27-11-2024 వ తేదీన ప్రతివాది స్వయంగా కానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై తనకుగల అక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

తిరువూరు,
8. 31.10.2024

కె.వి.ఆర్.ఎన్.ముత్య ప్రసాద్,
వాది తరపు న్యాయవాది, తిరువూరు.

మరాజశ్రీ తిరువూరు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ పి నెంబర్ 31/2023 ఇన్ ఓఎస్ 137/20216

బిట్వీన్,:
కఠారి ఏడుకొండలు ..... డి.హెచ్ ఆర్/ వాది
అండ్
రామాల బిందు ..... జెడిఆర్ / ప్రతివాది
రామాల బిందు వైఫ్ ఆఫ్ లేటు క్రిష్ణయ్య, హిందువు, వయసు 40 సంవత్సరాలు, కంభంపాడు, ఏ.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ ఇపి బాకీ రాబట్టుకొను నిమిత్తం ఇపి షెడ్యూ ల్ దాఖలా ఆస్తి వేలంవేయు నిమిత్తం డిహెచ్ఆర్ సద రు ఇపిని దాఖలు చేసియున్నారు. సదరు ఇపిలో మీకు ఆర్డర్ 21, రూల్ 54 నోటీసు అమలు నిమిత్తం సదురు పేపరు ప్రకటన వేయటమైనది. సదరు ఇపీలో మీకేమై నా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు మహారాజాశ్రీ తిరు వూరు.ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ది. 22-11-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయ ముగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరుచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు సదరు ఇపిని విమర్శించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

తిరువూరు.
ది.02-11-2024.

చింతల వెంకటరెడ్డి
న్యాయవాది, తిరువూరు.
సెల్ నెం.9440764148

మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

S.O.P.No.2/2024

బిట్వీన్:
1) ఈనపనూరి శిరీష
2) ఈనపనూరి మహాలక్ష్మి
3) ఈనపనూరి దీక్షిత్ రామ్
4) ఈనపనూరి కళ్యాణ్ రామ్
(3 టూ 4 వారలు మైనర్లు అయినందున నేచురల్ గార్డియన్ తల్లి అయిన ఈనపనూరి శిరీష)
...పిటీషనర్లు
మరియు
1) డిపో మేనేజర్, ఎ.పి.యస్.ఆర్.టి.సి. తిరువూరు, తిరువూరు మండలం.
...రెస్పాండెంట్స్

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా.., పై పిటీషనులో 1వ పిటీషనరుకు భర్త మరియు 2 టూ 4 పిటీషనర్సుకు తండ్రి గారైన ఇనపనూరి చిన్న కృష్ణ ది.12-03-2021వ తేదీన ఇంటస్టేట్‌గా మరణించియున్నారు. సదరు ఇనపనూరి చిన్న కృష్ణకు రావలసిన డెత్‌బెనిఫిట్ ఇన్సూరెన్స్ సొమ్ము రూ.7,45,333/- లను మరియు దానిపై వచ్చు వడ్డీని సదరు ఇనపనూరి చిన్న కృష్ణ ముఖ్య వారసులైన పిటీషనర్సుకు తీసుకొనుటకు గాను, వారు సక్సెషన్ సర్టిఫికెట్‌ను కోర్టు ద్వారా పొంది, తద్వారా పై తెలిపిన సొమ్మును పొందుటకు గానూ పై తెలిపిన పిటీషనర్సు, పై నెంబరు సక్సెషన్ ఓ.పి. దాఖలు చేసుకొనియున్నారు. సదరు పై తెలిపిన పిటీషనర్సు, సదరు మరణించిన ఇనపనూరి చిన్న కృష్ణ గారి యొక్క వారసులుగా శ్రీ కోర్టు వారి వద్దనుండి సక్సెషన్ సర్టిఫికెట్ పొందుటలో ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు ఉన్న ఎడల **ది.30-12-2024 వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట ప్రత్యక్షముగా గాని, మీ న్యాయవారది గారి ద్వారా గాని హాజరయియ మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు.** లేనిచో పై తెలిపిన పిటీషనర్సు సదరు మరణించిన శ్రీ ఇనపనూరి చిన్న కృష్ణ గారి వారసులుగా భావించి, కోర్టు వారు తగు ఉత్తర్వులను జారీ చేయగలరని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పల్లగాని రాంబాబు
పైలా దుర్గా ప్రసాద్
పిటీషనర్సు తరుపు న్యాయవాదులు,
నూజివీడు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియరర డివిజన్) నూజివీడు వారి కోర్టు నందు

ఇ.పి.నెం.20/2018 ఇన్ ఓ.ఎస్.నెం.496/2014

(7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ)

బిట్వీన్:
1) కేశన వెంకటేశ్వరరావు (మరణించినారు)
2) కేశన లక్ష్మీ ప్రసన్న మరియు మరియిద్దరు (డి.హెచ్.ఆర్లు 3,4 వారలు మైనర్లు అయినందున తల్లి /సహజ సంరక్షకురాలు కేశన లక్ష్మీ ప్రసన్న)
...డిక్రీ హోల్డర్లు
మరియు
శ్రీమతి వనపల్లి సీతాదేవి...**జడ్జిమెంటు డెటార్**

సమస్త ప్రజలకు ఇందుమూలముగా తెలియపర్చుడమేమనగా.., దిగువ ఉదహరించిన ఇ.పి.షెడ్యూలు ఆస్థిని **ది.03-12-2024వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై తెలిపిన కోర్టు హాలు నందు వేలం వేయుటకు నిర్ణయించినారు.** ఆసక్తి కలవారు పాట పాడుకొనుటకు పైన తెలిపిన కోర్టుకు హాజరు కావచ్చును.

ఎటాచ్‌మెంట్ దర్మిలా జె.డి.ఆర్. అయిన శ్రీమతి వనపల్లి సీతాదేవి గారు ఉద్దేశ్యపూర్వకంగా శ్రీ ఎ.వెంకట రామరాజు గార్కి ది.25-04-2014నాడు రిజష్టరు చేసినట్లు ఇ.సి. ద్వారా తెలియచున్నది. ఇట్టి సేల్‌కు జడ్జిమెంట్ డెటార్ మాత్రమే బాధ్యులు. డిక్రీ హోల్డర్లుకు ఎటువంటి సంబంధమూ లేదు.

షెడ్యూలు: ఎన్.టి.ఆర్.జిల్లా, జి.కొండూరు మండలం, గంగినేనివారిపాలెం గ్రామంలోని రి.సర్వే నెం.104లో గల య.3-54 సెంట్లులో య.1-83 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు: ***తూర్పు:*** మక్కపాటి బాల వీర రాఘవయ్య గారి భూమి. ***దక్షిణం:*** కోవూరి లక్ష్మీ నరశింహ భాస్కరరావు గారి భూమి కొంత, నడక దారి కొంత. ***పడమర:*** మక్కపాటి వెంకట కృష్ణారావు చౌదరి గారి భూమి. ***ఉత్తరం:*** మక్కపాటి అశోక్ చక్రవర్తి గారి భూమి. (పై తెలిపిన య.3-54 సెంట్లలో య.1-83 సెంట్లు వ్యవసాయ భూమికి మాత్రమే వేలం జరుగును)

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.హెచ్.ఆర్. విలువ : రూ.15,00,000/-
(అక్షరాల పదిహేను లక్షల రూపాయలు)
అమీనా విలువ : రూ.6,00,000/-
(అక్షరాల ఆరు లక్షల రూపాయలు)

పొన్నపల్లి దుర్గారావు
నూజివీడు, డి.హెచ్.ఆర్. తరుపు న్యాయవాది
04-11-2024. నూజివీడు.

అన్నదానానికి రూ. 50 వేలు వితరణ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక పాటిమీద గల జగన్నాధపురంలో ఉన్న వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రతి శనివారం తలనీలాలు సమర్పించే భక్తులకు, దూరప్రాంత భక్తులకు భక్తుల సహాయ సహకారంతో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి పట్టణ వాస్తవ్యులు కుంచిపర్తి నాగ శతపతిరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కుంచిపర్తి సత్యనారాయణ, కుమార్తె జూపూడి వెంకటసుబ్బమ్మ 50వేల ఒక్క రూపాయి నగదును ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావుకి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా విరాళాల దాతలకు శ్రీ స్వామివారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామివారి శేష వస్త్రము స్వామివారి ప్రతిమతో ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఈవో గోపాలరావు మాట్లాడుతూ ఈ నెల 12వ తేది నుండి 15వ తేది వరకు వార్షిక పవిత్రోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త సోమిశెట్టి నాగులు ఇటీవల ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడిన సంగతి తెలుసుకున్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహకారంతో సేకరించిన 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరీ, తెలుగు యువత రాష్ట్ర నాయ కులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, కోటి పాల్గొన్నారు.

ఘన నివాళి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక నీలామహల్ రోడ్‌లోని అల్లం బడి వద్ద ఉన్న ఎర్రం నాయుడు, తాండ్రపాపారాయుడు విగ్రహాల వద్ద ఎర్రం నాయుడు 12వ వర్ధంతిని పురస్కరించుకొని గుడివాడ వెలమ సంక్షేమ సంఘం నాయకులు విగ్రహాలకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ వెలమ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డా॥ గోరి సత్యనారాయణ మాట్లాడారు. వెలమ సంక్షేమ సంఘ పట్టణ అధ్యక్షుడు గంట ఆనంద్, కార్యదర్శి గులి పల్లి ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షుడు మూడేడ్ల రామారావు, పెద్దలు బొడ్డు నారాయణ, బొడ్డు శివశ్రీ, బోడబల్ల హరి పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులోని జన్మభూమి మెడికల్ క్యాంపులో శనివారం వందలాది మంది రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏలూరు సెయింట్ జోసెఫ్ డెంటల్ వారి వైద్యులు రోగులకు దంత వైద్య పరీక్షలు చేశారు. విజయవాడ సివిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్యులు రోగులకు గుండె పరీక్షలు చేశారు. అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేపట్టారు. అలాగే ఆదివారం విజయవాడ కామినేని హాస్పిటల్ వారు, హెూమియో వైద్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు తమ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారని డాక్టర్ సి ఎల్ వెంకటరావు పేర్కొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో డోకిపర్రులోనిశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం వేలాదిమందికి అన్న సమారాధనను నిర్వహించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి కష్ణారెడ్డి సుధారెడ్డి, సుధా రెడ్డి దంపతుల ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత స్వామివారికి వేద పండితులు విశేషాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గుంతల రహిత జిల్లా లక్ష్యంగా రహదారుల అభివృద్ధి : కలెక్టర్

పనులు ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-గన్నవరం : గుంతల రహిత జిల్లా లక్ష్యంగా రహదారుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ (మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ) కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం గన్నవరం మండలంలోని కేసరపల్లి గ్రామంలో ఆయన స్థానిక కూటమి నాయకులు, ఇతర అధికారులతో కలిసి రహదారుల మరమ్మతులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టేందుకు కేసరపల్లి నుంచి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలలోని రహదారుల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మొదటి ప్రాధాన్యతగా 45 పనులకు సంబంధించి రూ.14.76 కోట్లు మంజూరు అయ్యాయని, వీటికి అదనంగా మిగిలిన పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు నాణ్యతతో కూడిన పనులు చేపట్టి వచ్చే సంక్రాంతి లోపు గుంతల రహిత జిల్లా లక్ష్యంగా రహదారుల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుం టున్నామని కలెక్టర్ తెలిపారు. గన్నవరం నియోజకవర్గం లోని రాష్ట్ర రహదారి రోడ్లు, ప్రధాన జిల్లా రహదారుల మరమ్మతుల నిమిత్తం మొత్తం రూ.3.83 కోట్లు తొలి విడతగా మంజూరైనట్లు, అదేవిధంగా మరో రూ.3.61 కోట్ల పనులకు ప్రభుత్వానికి అంచనాలు తయారు చేసి పంపించినట్లు రహదారులు భవనాల శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రెవెన్యూ డివిజన్ అధికారి జి బాలసుబ్రమణ్యం, రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ లోకేష్, గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, ఎంపీడీవో టి స్వర్ణలత, తహసిల్దార్ శివయ్య, కూటమి నాయకులు వడ్రాణం హరిబాబు, యార్లగడ్డ సతీష్‌బాబు, జాస్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కంకిపాడు రోడ్డు బాగు చేయాలని నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తిలి-కంకిపాడు : మండలంలో కంకిపాడు నుండి బొడ్డపాడు, వల్లూరుపాలెం వెళ్ళు ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలని కోరుతూ సిపిఎం కంకిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. రంగారావు మాట్లాడుతూ కంకిపాడు లాకు దగ్గర నుండి బొడ్డపాడు వల్లూరుపాలెం వెళ్ళు ప్రధాన రహదారి పెద్ద పెద్ద పెద్ద గుంటలతో తరచు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్లు అభివృద్ధి చేసి ప్రజలను ప్రమాదల నుండి కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తాడంకి నరేష్, సిపిఎం కంకిపాడు మండల కమిటీ సభ్యులు శివ శంకర్, చంటి, ఆంజనేయులు, శ్రీనివాసరావు కే నాంచారయ్య పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు ప్రారంభం

ప్రజాశక్తి, మొవ్వ : మిషన్ పాట్ హెూల్ ఫ్రీ ఏపీ గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పామర్రు నియోజకవరంలోని గుడివాడ-చల్లపల్లి - కొత్తపాలెం రహదారి మొవ్వ మండల పరిధిలోని అభివద్ధి పనులను శనివారం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కూచిపూడి గ్రామంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాస్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నవనేని వీరేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు తాతినేనిపూర్ణచంద్రరావు, పామర్తి శివకుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** జనవరి 15 నాటికి రాష్ట్రంలోని అన్ని రోడ్లను గుంతల రహితంగా మార్చాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రూ.860 కోట్లతో పనులు చేపట్టినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం ఘంటసాల మండలం కొడాలిలో గుంతల రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.30లక్షలతో కొడాలి - చల్లపల్లి ప్రధాన రహదారి మరమ్మతుల పనులు పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కోన రాజశేఖర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, కష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ పాల్గొన్నారు.

కానూరులో ప్రధాన రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో కానూరు గ్రామంలో 25 లక్షల రూపాయలతో ప్రధాన రహదారి మరమ్మతు పనులను పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సి పాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్‌రావు, టిడిపి జనసేన సమన్వయకర్త ముప్పా రాజా, తాడిగడప మున్సిపాలిటీ జనసేన పార్టీ అధ్యక్షుడు గణేష్ తాతపూడి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బోడేప్రసాద్, తదితరులు

మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా అబ్దుల్ మతీన్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీ పట్నం అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా నగర కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ మతీన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మతీన్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా అంతఃకరణ శుద్ధితో వ్యవహరిస్తామని పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని అబ్దుల్ మతీన్ తెలిపారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : దీపం పథకం ద్వారా మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లు అన్నారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని విజయ గ్యాస్ ఏజెన్సీలో దీపం-2 పథకం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను కూటమి నేతలు అందజేశారు. టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు, చేకూరు జగన్మోహనరావు, వీర్ల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలికలను అభినందిస్తున్న దృశ్యం

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు గన్నవరం జడ్‌పి బాలికలు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలలో తమ సత్తా చాటి బంగారు, కాంస్య పతకాలు కైవసం చేసుకుని జాతీయ స్థాయి క్రీడా పోటీలకు గన్నవరం జడ్.పి. బాలికలు ఎంపికైనట్లుగన్నవరం జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు దుగ్గిరాల ఝాన్సీ తెలిపారు. శనివారం పాఠశాల జరిగిన కార్యక్ర మంలో ఆమె మాట్లాడుతూ గన్నవరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినులు చదువుతో పాటు క్రీడాల్లో కూడా తమ ప్రతిభ చూపిస్తున్నారన్నారు. తమ పాఠశాలలో 9వ తరగతి చదివే మానికొండ సాయి సత్య చిన్మాయ్ నంద్యాల లో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ హిప్పి పోటీలో కాంస్య పతకం కైవసం చేసుకుని, జమ్ము కాశ్మీరు ఈ నెల 12 నుంచి 16 వరకు జరిగే అండర్ 14 విభాగంలో జాతీయ స్థాయి పెన్సింగ్ (హిప్పి) పోటీలలో పాల్గొంటుందన్నారు. అలాగే పదో తరగతి చదివే జి.లోచన రాష్ట్ర స్థాయిలో అండర్ 17 సైక్లింగ్ పోటీలలో బంగారు పతకం గెలుచుకున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైంది. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయిలు కె. గీత, జి. కృష్ణ ప్రియలను ప్రత్యేకంగా అభినందిం చారు.

ఎపిజెఎసి అమరావతి కృష్ణా జిల్లా చైర్‌పర్సన్‌గా శ్యామ్‌నాథ్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎపిజెఏసి అమరావతి కృష్ణా జిల్లా చైర్ పర్సన్‌గా శ్యామ్ నాథ్ ఎన్నికయ్యారు. శనివారం స్థానిక రెవెన్యూ ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగి నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎపి ఆర్ ఎస్ ఏ ,జిల్లా కార్యదర్శిగా ఉన్న శ్యామ్ నాథ్ జిల్లా చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. అలాగే మహిళా విభాగం కష్ణాజిల్లా చైర్ పర్సన్ గా బి. కనకదుర్గ ఎన్నికైనట్లు తెలిపారు.

నెప్పల్లిలో పేదల ఇళ్లు కూల్చివేత

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం నెప్పలి గ్రామంలో 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల గృహాలను శుక్రవారం రాత్రి కూల్చివేశారు. ఒక్కరోజు గడువు ఇచ్చి తమ గుడిసెలు కూల్చివేశారని, మరికొన్ని రోజులు గడువు అడిగినా పట్టించుకోకుండా పోలీసు బందోబస్తుతో కూల్చివేశారని వారు కన్నీంటిపర్యంతమయ్యారు. తాము ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలని బోరున విలపించారు. ఎన్నికల అనంతరం రాజకీయ వైరుధ్యాల కారణంగానే అధికారులపై ఒత్తిడి తెచ్చి తమను రోడ్డున పడేసారని బాధితులు వాపోతున్నారు.

ఇళ్లు కూల్చుతున్న అధికారులు

కరపత్రాలతో ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, మహేష్, తదితరులు

10న ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్ రాష్ట్ర సదస్సు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : పెట్రోలియం ఆయిల్ అండ్ గ్యాస్ కాంట్రాక్ట్ వర్కర్స్, డ్రైవర్స్ లోడింగ్ అన్ లోడింగ్ ముఠా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర సదస్సు నవంబర్ 10న నిర్వహి స్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్ కొండపల్లి పారిశ్రామిక వాడలో కరపత్రాలు విడుదల చేసి అధిక సంఖ్యలో ఆయిల్ అండ్ గ్యాస్ వర్కర్స్ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ భద్రత కల్పించాలి బోనస్, ఇఎస్ఐ, ఇపిఎఫ్ లపై సీలింగ్ ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు మహేష్, హెచ్‌వి సిఎల్ ఆయిల్ టెర్మినల్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.సుంద దరరావు, బిపిసిఎల్ టెర్మినల్ యూనియన్ ప్రెసిడెంట్ ఇ.కృష్ణ, నాయకులు శేషగిరి, ప్రతాప్, భాస్కర్ పాల్గొన్నారు.

8న జిల్లా వ్యాప్తంగా ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : 8న జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. జిల్లాలోని, మండల కేంద్రాల్లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డుని పని చేయించి సర్క్యులర్ 1214 తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. రాణిగారి తోట సిఐటియు కార్యాలయంలో జరిగిన యూనియన్ సమావేశంలో పిలుపునిచ్చారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు,పిల్లి నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు సరియైన ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారన్నారు. ప్రతి కార్మికులకు సంక్షేమ పథకాలను అమలయ్యేలా చూడాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు, సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.బాబురావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి బి.గోవింద తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు హనిమిరెడ్డి పాఠశాల విద్యార్థిని

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్రస్థాయి బాలికల ఖో-ఖో పోటీలకు స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె.సునీత శనివారం ప్రకటనలో తెలిపారు. గత నెల 29న విజయవాడలోని పి.బి.సిద్ధార్థ కళాశాలలో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్ 19 బాలికల ఖో-ఖో విభాగంలో జరిగిన ఎంపికలో తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బత్తుల మౌనిక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. నెల్లూరులో ఈ నెల 16 ,17 జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని ఆమె వెల్లడించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు కె.వెంకయ్య, విద్యార్థిని మౌనికను ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

సచివాలయం పనితీరు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ, అన్నవరం గ్రామాలను శనివారం మండల అభివృద్ధి అధికారి జి.నితిన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పెన్షన్ పంపిణీ, సచివాలయాల పనితీరు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టి, సర్వీస్ రిజిస్టర్ పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు.

రిటైర్డు ఉద్యోగుల సంఘానికి వితరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘ కార్యాలయానికి ఇరువురు దాతలు శనివారం ఎయిర్ కండిషనర్, లాప్‌టాప్‌లను వితరణ చేశారు. రిటైర్డు ఉపాధ్యాయులు షేక్ జానీ, ఇంద్ర గంటి వెంకటేశ్వర శాస్త్రిలు వీటిని తమ కార్యాలయానికి అందజేసినట్లు సంఘ అధ్యక్షుడు బల్లిపర ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డు ఉద్యోగుల సంఘ కార్యవర్గ సభ్యులు దాతలను సన్మానించారు.

మానప్రాణాలేమైనా రాబడే ధ్యేయం...

'ప్రజలకు పీకలదాక తాగించండి... ఆదాయం గడించండి... దానిలో ప్రభుత్వానికి కొంత పంపించండి' అనే సూత్రం ఆధారంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మద్యం పాలసీ 'మూడు పువ్వులు-ఆరు కాయలు'గా అన్నట్లు నడుస్తుంది. ఇల్లు-ఒళ్లు గుల్లైనా పరవాలేదు... ప్రజలు ఏమైపోయినా మాకక్కర్లేదు.. చివరకు మహిళల మాన-ప్రాణాలు గాలిలో కలిసినా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు... తమకు రాబడే ముఖ్యం అన్నట్లుగా నివాస ప్రాంతాల్లో యధేచ్ఛగా మద్యం షాపులకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. మరో ఆందోళన, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... బడి-గుడి-నివాస ప్రాంతాల్లో మద్యం షాపులకు లైసెన్స్ ఇవ్వకూడదని నిబంధనలు స్పష్టం చేస్తున్నా వాటికి నీళ్లొదిలి జోరుగా వ్యాపారం నడుపుతున్నారు. వీటిని అరికట్టాల్సిన సంబంధిత ఎక్సైజ్‌శాఖ యంత్రాంగం సోద్యం చూస్తోంది. చౌకైనా, నాణ్యమైన మద్యం, మద్యం ప్రియులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం, ఉద్దేశ్యం అని ప్రభుత్వం చెప్తూనే... ఈ లక్ష్యాలను అధిగమించడానికి ఎక్కడ లాభాలు వస్తాయో... అక్కడ మద్యం షాపులకు లైసెన్స్ ప్రభుత్వం ఇచ్చేస్తుంది. దీంతో మద్యం షాపులైసెన్స్ చేజిక్కించుకున్న వారు రాత్రికి రాత్రే నివాస ప్రాంతాలు, గుడి, బడి వంటి చోట్ల షాపులు వెలిసిపోతున్నాయి. ఈ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా ఒక వైపున జరిగిపోతూనే ఉంది. .ఇంకొకవైపు సందట్లో సడేమియా అన్నట్లు...మద్యం షాపులకు అనుసంధానంగా, సమాంతరంగా బెల్టు షాపులు విచ్చల విడిగా పుట్టగొడుగుల్లా వెలిసిపోతున్నాయి. చివరకు చిల్లర సరుకులమ్ముకునే చిన్న చిన్న షాపులు, ఇళ్లల్లో కూడా బెల్టు షాపులు దొంగచాటుగా ఏర్పాటు చేసుకొని వ్యాపారం నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని అనుకూలంగా మలుచుకుంటూ... రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా పలుకుబడి కల్గి, మొదటి నుంచి మద్యం వ్యాపారంలో రాటుదేలిన ఒక సెక్షన్ ... (మద్యం సిండికేట్లు) తమకు అడ్డు ఎవరన్నట్లు యధేచ్ఛగా రెచ్చిపోతున్నారు. సమయపాలన పాటించకుండా, 24 గంటలు మద్యంను విక్రయిస్తున్నారు. ముఖ్యంగా కృష్ణలంక, రాణిగారితోట, చిట్టినగర్, నగరంలో ఇతర ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతుంది. అడ్డూ అదుపు లేకుండా నిర్వహిస్తున్నారు. విజయవాడ నగరంతో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఈ రెండు, మూడు

7 వీక్షణం

వారాల్లోనే పలు ఉద్యమాలు, ఆందోళనలు, నిరసనలు జరిగిన ఉదంతాలు ఉన్నాయి. మధ్యతరగతి ప్రజలు నివశిస్తున్న సెంట్రల్ నియోజకవర్గంలోని దేవినగర్ ట్రెండ్‌సెట్ కాలనీ (గేటెడ్‌కమ్యూనిటీలో నాలుగువైపుల నివాసాలున్నా వాటి మధ్యలో పెట్టిన మద్యం షాపు లైసెన్స్‌ను రద్దు చేయాలని స్థానిక మహిళలు, పురుషులు ఏకమై పెద్ద ఎత్తున ఈ శుక్రవారం ఆందోళనకు దిగారు. వీరికి మద్దతుగా ఐద్వా, సిపిఎం నేతలు, కార్యకర్తలు నిలిచి మద్యం షాపు లైసెన్స్ రద్దు చేయిస్తామని స్థానిక ఎమ్మెల్యే తరుపున ప్రతినిధులు వచ్చి ఇచ్చిన హామీ మేరకు ఆందోళనను విరమించిన పరిస్థితి ఉంది. పైపుల్‌రోడ్డులోని ఆహ్వానం ఫంక్షన్ హాలు వద్ద జనావాసాల మధ్య వెలిసిన మద్యం షాపును తొలగించాలని స్థానిక మహిళలు ఉద్యమించారు. ఈ ఉద్యమానికి కూడా ఐద్వా, సిపిఎం నేతలు అండగా నిలిచి, అక్కడి నుంచి తొలగిస్తామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చేంత వరకు ఉద్యమం నడిచింది. బెల్టుపు శోభనాద్రి గ్రంథాయం (రెడ్ సర్కిల్) ఏరియాలో ఉన్న మద్యం షాపు నివాసాల మధ్యలోనే నడుపుతూ ఇళ్ల మధ్యలోనే క్యూలైన్లలో నిలిచి అక్కడే మద్యం తాగుతూ... అక్కడే బాటిల్స్‌ను పడేస్తున్నారు. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే తాగుబోతులు మైకంలో ఈ గ్రంథాలయం సెంటర్‌లోనే తిష్టవేసి అల్లరి చేస్తున్నారు. కొండపల్లి, విస్సన్నపేట, తదితర ప్రాంతాల్లో మద్యం షాపుల లైసెన్సులురు రద్దు చేయాలని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు.

ప్రజల నిరసనలను పరిగణలోకి తీసుకోకుండా మొండిగా ముందుకు సాగితే ఈప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని ఆయా ప్రాంతాల్లోని మహిళలు, పురుషులు సైతం హెచ్చరిస్తున్నారు. ఐద్వా లాంటి ప్రజాసంఘాలు, వామపక్షాలు, ముఖ్యంగా సిపిఎం లాంటి పార్టీలు తీవ్రంగా మండిపడుతూ...స్థానిక ప్రజలను కలుపుకొని పలు ఆందోళనలు నిర్వహిస్తూనే ఉంది. కూటమి ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే...మద్యంనకు బదులు...రక్షిత మంచినీరు, నాణ్యమైన కందిపప్పు, ఉల్లిపాయలు ఇతర నిత్యావసర సరుకులు, విద్యుత్‌ను చౌకగా ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని ప్రజాసంఘాలు, ఇతర రాజకీయపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

వి.హెచ్.ఆర్

గుంతల రహిత రాష్ట్రానికి కృషి

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డా. నిధి మీనా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

రహదారుల పనుల ప్రారంభంలో ఇన్చార్జి కలెక్టర్ మీనా, ఎంఎల్ఎ గద్దె

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌ను గుంతల రహిత రహదారుల రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే మహా సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు. శనివారం విజయవాడ, ఆటోనగర్ లో జీవీన్ట్ రోడ్డు నుంచి వీఎం రోడ్డు వయా ఆటో నగర్ రోడ్డులో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద జిల్లా రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ. 10 లక్షల అంచనా తో చేపట్టిన మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమం పనులను ఇన్చార్జి కలెక్టర్ డా. నిధి మీనా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 1309 కిలోమీటర్ల పొడవైన రహదారులు ఉన్నాయని.. ఇందులో 876 కిలోమీటర్ల మేజర్ జిల్లా రహదారులు ఉన్నట్లు తెలిపారు. గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా తొలిదశలో జిల్లాలో రూ. 7.71 కోట్లతో 54 పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ దాదాపు లక్ష మంది కార్మికులు పనిచేసే ఆటో నగర్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఎక్కడ చిన్న గుంత కనిపించినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కె.చైతన్య, ఆర్ అండ్ బి ఎస్ఈ టి.సత్యనారాయణ, ఈఈ ఎన్. కృష్ణ నాయక్, డీఈఈ శశిభూషణ్, 4బీ కన్స్ట్రక్షన్ గుత్తేదారు తుమ్మల జగదీష్, ఐలా మాజీ ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

6 లోపు పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలి

ఎపి ఎన్‌జిఒ నేతలు కె.వి శివారెడ్డి, ఎ. విద్యాసాగర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శాసనమండలికి జరగనున్న పట్టభద్రుల అభ్యర్థి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కునేందుకు పట్టభద్రులైన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ నెల 6వ తేదీ లోపు ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కులు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో భాగస్వాములు కావాలని ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి, పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎంఎల్సి అభ్యర్థుల ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోనేందుకు గాంధీనగర్‌లోని ఎపి ఎన్‌జిఒ హోమ్‌లో పశ్చిమ కృష్ణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.శివారెడ్డి పరిశీలించారు. పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఈ నెల 6వ తేది చివరి రోజు కావడంతో ఓటును నమోదు చేసుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును నమోదు చేసుకునేందుకు ఎన్‌జిఒ హోమ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కృష్ణా -గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలలో మంచి అభ్యర్థిని ఎన్నుకునేందుకు డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఉద్యోగి వారి కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని కోరారు. ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర సంఘ కోశాధికారి కె.రంగారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.సత్యనారాయణ రెడ్డి, పి.రమేష్, జి.రామకృష్ణ, ఎం.నాగేంద్ర, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సివిఆర్ ప్రసాద్, షేక్ నాజీరుద్దీన్, వివి.ప్రసాద్, పాల్గొన్నారు.

గ్రంథాలయ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంథాలయాల సంచాలకుల ఉత్తర్వుల మేరకు డిసెంబరు నుండి ప్రారంభమయ్యే గ్రంథాలయశాస్త్ర సర్టిఫికేట్ కోర్సు (సిఎల్ఎస్‌సి) శిక్షణ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ రావి శారద ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండి, ఇంటర్ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసేందుకు అర్హులన్నారు. శిక్షణా కాలం 5 మాసాలని, పాఠాలు ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో బోధిస్తారని, ప్రభుత్వం వారి రిజర్వేషన్స్ పాటిస్తూ ఇంటర్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఇది రెగ్యులర్ కోర్స్ అని, రోజూ తరగతులకు హాజరు కావలసి ఉంటుందని, శిక్షణానంతరం ప్రభుత్వం వారు పరీక్షలు నిర్వహించి అభ్యర్థులకు సర్టిఫికెట్స్ యిస్తారని ఆమె తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాలు కావలసినవారు 'ప్రిన్సిపాల్, పాతూరి నాగభూషణం స్కూల్ అఫ్ లైబ్రరీ సైన్స్, శ్రీ సర్వోత్తమ భవనం, విజయవాడ 520010 పేరుమీద రూ.10 మనిఆర్డర్ పంపిగానీ, లేదా పై తెలిపిన అడ్రస్‌లోని తమ గ్రంథాలయంలో రూ.5లు చెల్లించిగానీ తెప్పించుకోవచ్చని తెలిపారు. లేదా తమ వెబ్‌సైట్ www.apla.co.in downloads CLSc application download చేసుకొని సంబంధిత విద్యార్హతల ధృవపత్రాలు జతచేసి దరఖాస్తు పైనగల తమ చిరునామాకు రిజిస్టర్ పోస్టులో పంపవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలు 0866 2472313కు గానీ, 9290670671కు గానీ ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.